నిజమా అంది ప్రవల్లిక నమ్మలేనట్టు.

విహారి తలూపాడు. దాదాపు కోటి రూపాయలుంటాయనుకుంటాను నాకు సరిగ్గా తెలీదు. అసలా బాంబు పేలుతుందని కూడా నేను అనుకోలేదు. ఆ దృశ్యం చూడవలసింది వర్ణించడానికి వీలులేదు.

ఆమె వినడం లేదు ఆమె మనసిక్కడ లేదు స్వామికీ వార్త తెలిసి వుంటుంది. ఇప్పటికి అతడి మొహాన్ని ఊహించుకుంటుంటే ఆనందం తెరలు తెరలుగా వస్తోంది. అందులోనూ గంట క్రితమే ఆమెకి ఘోరమైన అవమానం జరిగింది. మానసికంగా బాగా కృంగిపోయింది. అటువంటి టైమ్‌లో విహారి చేసిన ఈ పని ఆమెని సంతోషంతో కుదిపేసింది. తేలు కుట్టిన దొంగలా స్వామి ఏమీ చెప్పుకోలేడు. అది చాలు ఆ సంతోషంతో అతడి చేతులు రెండు పట్టుకూ వూపేసింది.

ఆమె మానసిక స్థితిని అర్థం చేసుకున్నట్టు అతడు సుతారంగా ఆమె చేతుల్ని విడిపించుకుని మీరు మరీ ఏగ్జయిట్ అయిపోతున్నారు కల్నల్ గారు చూస్తే బావోదు అన్నాడు నవ్వుతూ.

ఆమె అర్థంకాగానే కల్నల్ ఎవరు? అంది.

మీక్కాబోయే ఆయన కల్నల్ ప్రశాంత్ అని అకణ్నుంచి వెళ్ళిపోయాడు. గుడ్‌నైట్ చెప్పేసి ఆమె చేయి నోటికి అడ్డం పెట్టుకుని నవ్వసాగింది.

అప్పుడే లోపల్నుంచి వచ్చిన ప్రతాపరావు ఏమిటమ్మా అని అడిగాడు.

ఏం లేదు నాన్నా అని లోపలికి పరిగెత్తింది.

రోబ్‌లో రకరకాల బట్టలున్నాయి. అందులో నున్న మిలటరీ డ్రెస్‌ని స్పృశించింది ఇంకా నవ్వు వస్తూనే వుంది. క్యాప్ నెత్తిమీద పెట్టుకుని అద్దంలో చూస్తూ ప్రతిబింబానికి సెల్యూట్‌చేసి హౌఆర్యూ కల్నల్ అంది ఆ స్వరం ఇరవై అయిదేళ్ల యువకుడిలా వుంది.

వాయిస్ థెరపీ.

*          *          *

హల్లో .....

అట్నుంచి వినపడగానే విహారి చిటికవేసి పద్మాకర్‌ని పిలిచాడు.

పద్మాకర్ పరుగెత్తుకు వచ్చి ఫోన్ అందుకుని అన్నాడు. హల్లో నేను పద్మాకర్‌నీ ఆగండి విహారికి నిన్న రాత్రి నుంచీ చాలా సీరియస్‌గా వుంది అన్నాడు కంగారుగా.

మైగాడ్ ఎక్కడ వున్నాడు.

హాస్పిటల్ .....

ఏ హాస్పిటల్ .....

చెప్పొద్దన్నాడు పద్మాకర్ కంఠం విషాదంగా పలికింది.  మీకో ఉత్తరం ఇమ్మన్నాడు అది నా దగ్గరే వుంది. మీకు యెలా అందించాలో చెప్తే వచ్చి ఇస్తాను.

అట్నుంచి రాబోయే జవాబు కోసం ఎదురు చూస్తున్నారు.

మెయిన్‌రోడ్డులో సాయిబాబా మెడికల్ స్టోర్సు తెలుసు కదా అక్కడ ఇవ్వండి నేను తీసుకుంటాను ఫోన్ కట్ అయింది.

విహారి ఎగిరి గంతేశాడు.

పద గురూ ఇక దొరికినట్టే.

ఆ అమ్మాయి ఇప్పుడే వస్తుందని నమ్మకం ఏమిటి? రేపటి వరకూ ఆగి రేపు వచ్చి తీసుకోవచ్చుగా.

ప్రేమలో పడితే తెలుస్తుంది నీకు అంతవరకూ ఏ అమ్మాయీ ఆగదు పద.

ఇద్దరూ కలిసి మెడికల్ షాపుకి బయల్దేరారు. ఈ లోపల కవరులో ఒక తెల్లకాగితం పెట్టి సీల్ చేశాడు. ఆ అమ్మాయి బహుశా దూరం నుంచి గమనిస్తూ వుండి వుంటుంది. మనం యిది యిచ్చేసి వెళ్ళిపోయినట్టు నటించి దాక్కొని చూద్దాం ..... అన్నాడు విహారి.

ఇద్దరూ షాపుకెళ్ళి షాపు యజమానికి కవరు ఇచ్చారు. పద్మాకర్‌ని చూపిస్తూ యితని చెల్లెలు వస్తుంది. కాస్త ఆ కవరు ఇవ్వండి అని బయటకు వచ్చేసి కార్లో ఒక రౌండ్ తిరిగి దురంగా ఆపి మొహం చాటు చేసుకుంటూ వచ్చి దూరంగా రోడ్డుకి అవతలివైపు వున్న హోటల్‌లో కూర్చుని షాపు వైపే చూడసాగారు.

అయిదు నిముషాలు .....

పది నిముషాలు గాడిచాయి.

కేవలం మనల్ని ఏడిపించాటానికి చేసిందేమో గురూ అన్నాడు పద్మాకర్ నిస్పృహగా.

నేననుకోను.

లేకపోతే మీ ఇంటికి మళ్ళీ ఫోన్‌చేసి మీ అమ్మగారిని అడిగి నీ జ్వరం సంగతి తెలుసుకుందమో.

అపశకునం మాటలు మాట్లడకు.

మరో ఐదు నిముషాలు గాడిచాయి విహారికి కూడా విసుగ్గా వాచీ చూసుకున్నాడు ఏవరూ వస్తున్న జాడలేదు.

ఏం చేద్దాం పద్మాకర్ ? అడుగుతూ వుందాగా విహారి హఠాత్తుగా లేచి నిలబడ్డాడు.

దూరం నుంచి సునాదమాల వస్తోంది.

ఇద్దరూ వూపిరి బిగపట్టారు. సునాదమాల మేడికల్ షాపు మేట్లు ఎక్కుతూది.

పద అన్నాడు ఇద్దరూ బిల్ డబ్బులు ఇచ్చేసి బయటకు వచ్చారు.

లోపల షాపువాడు పద్మాకర్ చెల్లెలు మీరేనా? అని అడుగుతున్నాడు.

కాదే అంది మాల విస్మయంతో నెవోక్విన్ టాబ్లెట్లు అరడజను కావాలి ఆమె బామ్మకి రెండ్రోజుల్నించి మలేరియా షాపువాడు టాబ్లెట్లు కవర్‌లో పెట్టి ఇచ్చాడు. వాటిని తీసుకుని ఆమె మెట్లు దిగుతూ వుండగా వెనుకనుంచి హఠాత్తుగా విహారీ కంఠం "దొరికిపోయావు" అని

వినిపించింది.

కెవ్వున అరవబోయి, నడిబజారుని చూసి అతి కష్టంమీద తమాయించుకుంది.

“ఇన్నాళ్ళూ ఏడిపించినందుకు - మేం పన్నిన వలలో ఇరుక్కుపోయి రెడ్ హేండెడ్‌గా దొరికిపోయారు” అన్నాడు.

“దయచేసి నన్నిలా వెంటాడడం మానేస్తారా?” ఏడుపు దిగమ్రింగుకుని అంది.

“ఇంకెందుకు వెంటాడటం? దొరికిపోయారు కదా?”

పద్మాకర్ కల్పించుకుని “ఇంక చాలు మాడమ్! మీ చేతిలో కవరే చెపుతోంది మొత్తం విషయమంతా” అన్నాడు.

“ఇవి నెవోక్విన్ టాబ్లెట్లు.”

“అయితే తెల్ల కాగితం చూశారన్నమాట.”

“తెల్ల కాగితం ఏమిటి? దొరికిపోవడ మేమిటి?”

“మీరు అద్భుతంగా నటించగలరు, వప్పుకుంటున్నాను.”

ఆమె ధైర్యం తెచ్చుకుంది. “చూడండి మిస్టర్! నేను మెత్తగా వున్న కొద్దీ మీరు మరీ చనువు తీసుకుంటున్నారు.”

“అయితే మీరు కేవలం ఫోన్‌లో కవ్వించి సంతృప్తి చెందుతారన్న మాట - బోర్లా పడుకుని” విసురుగా అన్నాడు.

సునాదమాల కళ్ళు పెద్దవయ్యాయి. “వ్వాట్” అంది.

“కొంతమంది అంతే. పైకి ధైర్యం చెయ్యలేరు అంతా లోలోపలే.”

ఆమె మొహం ఎఱ్ఱబడింది. “వాట్ డూ యూ మీన్?” అంది కోపంగా.

“చూడండి! మిస్! ఏ పని చేసినా ధైర్యంగా చెయ్యాలి. బరువు చూడాలని వుంటే డైరెక్ట్‌గా చూడాలి. ముద్దు పెట్టుకోవాలని వుంటే చెంప మీద పెట్టుకోవాలి. ఇంటికెళ్ళి నేను పట్టుకున్న చేతిమీద పదివేల సార్లు పెట్టుకోవడం కాదు. నా బరువు వూహించుకుని రాత్రిళ్ళు సంతృప్తి చెందడం కాదు.”

“మీరు వెంటనే నా దారినుంచి అడ్డు తొలక్కపోతే పోలీసుల్ని పిలవాల్సి వుంటుంది.”

“పిలవండి. నేనూ చెప్తాను.”

“ఏమని చెప్తారు ? ఏం చెప్తారండీ మీరు?”

“మీరు నన్ను ప్రేమించి, ఆ విషయం చెప్పడానికి భయపడుతున్నారని-”

“నేను మిమ్మల్ని ప్రేమించడమా? నా కంఠంలో ఊపిరుండగా అది జరగదు.”

అతడామె చెయ్యి పట్టుకుని - “అయితే మీ కంఠంలో ఊపిరి - మీచేతే ‘ఐ లవ్యూ’ అనే పదాలుగా మార్పించి చూపిస్తాను! ఇరవయ్ నాలుగు గంటల్లో అలా చెయ్యకపోతే నాపేరు విహారే కాదు”అన్నాడు.

“చెయ్యి వదులు.”

“పాణిగ్రహణం వరకూ వదలను.”

ఇంతలో పోలీసు వచ్చాడు అక్కడికి.

“ఏమిటి గొడవ?”

“ఏదో ప్రేమికుల గొడవ నీకెందుకయ్యా మధ్యలో ” అన్నాడు పద్మాకర్.

“యు ఆర్ అండర్ అరెస్ట్” అన్నాడు విహారితో పోలీసు.

“ఐ వాంట్ టు బి అరెస్టెడ్ అండర్ హర్ ఓన్లీ” అన్నాడు విహారి.

“ఇదిగో - నాకింగ్లీషు రాదని ఏవేవో మాట్లాడబోక. పద పోలీసు స్టేషన్‌కి” అంటూ విహారిని లాక్కెళ్ళబోయాడు.

వెళుతూ వెళుతూ విహారి అరిచాడు. “ఎలాగైనా మీతో అనిపిస్తాడు మాడమ్-ఐ లవ్యూ అని గుర్తుంచుకోండి.”

దాదాపు పరుగెడుతున్నట్టు సునాదమాల అక్కణ్ణుంచి వడి వడిగా వెళ్ళిపోయింది.

“పదవయ్యా పోలీస్ స్టేషన్‌కి.”

“ఎందుకు? నీకు మాత్రం పిల్లలేరు? నువ్వు మాత్రం ప్రేమించలేదా?”

“నోర్ముయ్.”

“ఎందుకు ముయ్యాలి? అరచేత్తో సూర్యుడిని ఆపలేరు - లాఠీకర్రతో ప్రేమని ఆపలేరు.”

“సలసలా మరిగే మొగవాడి ప్రేమని శీతల పవనంలాటి లంగ, ఓణీలే తప్ప లాఠీలు ఆపలేవు” ఆవేశంగా అరిచాడు పద్మాకర్.

వాళ్ళు ముగ్గురూ ఆ విధంగా ఘర్షణ పడుతూ వుండగా అక్కడికో కారు వచ్చి ఆగింది. అందులోంచి ప్రవల్లిక దిగి “ఏమైంది?” అంటూ అక్కడికి వచ్చింది.

“ఇతనో పెద్ద రౌడీ మేడమ్.”

“ఈయన నాకు తెలుసు వదిలిపెట్టు” అంది.

“ఓహో! అయితే మీరూ కేసే అన్నమాట” అన్నాడు పోలీసు ఎగతాళిగా.

“షటప్” అంటూ కార్డు తీసి చూపిస్తూ - “సి.బి.ఐ డిప్యూటీ చీఫ్‌ని” అంది అధికార యుక్తంగా.

పోలీసు చెయ్యి అకస్మాత్తుగా పైకిలేచి సెల్యూట్ చేసింది. “సారీ మేడమ్.”

రెండు నిముషాల తర్వాత ఆమెని కారువేపు దిగబెడుతూ అన్నాడు విహారి - “థాంక్యూ సమయానికి వచ్చారు.”

“నిజంగా సమయానికే వచ్చానా?” నవ్వుతూ అడిగింది.

“ఒక అయిదు నిముషాల ముందు వచ్చి వుంటే మంచి డ్రామా చూసి వుండేవారు.”

“నిజమా! అయితే నేను దురదృష్టవంతురాలిని అన్నమాట” కారు ఎక్కుతూ నవ్వింది మళ్ళీ.

అని మా జూనియర్స్ వేస్తున్నారు."

"మళ్ళీ మన విలన్స్ కూడా వస్తారేమో?"

"ఈసారి వస్తే మనల్ని తప్పించుకోలేరు."

"వెళ్ళొస్తాను. ఇరవై నాలుగ్గంటల్లో చెయ్యవలసిన ముఖ్యమైన పనొకటి వుంది."

"అలాగా! బెస్టాఫ్ లక్ - గుడ్‌బై"

# 12

""How to tell somebody that you are in love with him/her" అన్న అంశంమీద ఎవరూ ఇంతవరకూ ఏ పుస్తకమూ వ్రాయకపోవటానికీ, ఏ రచనా చేయకపోవటానికీ కారణం బహుశా అంత అనవసరమైన సబ్జెక్ట్ మరొకటి వుండకపోవటం అయివుండవచ్చు.

పదిమందిలో వున్నప్పుడు పరధ్యానంగా వుండటం, చేస్తున్న పనిని సగంలో ఆపి ఆలోచనలో పడటం, అకారణంగా తనలో తను నవ్వుకోవటం, మామూలుకన్నా ఎక్కువయిన హుషారు..... లేక మామూలు కన్నా ఎక్కువ దిగులు- మొత్తం మీద మామూలు కన్నా ఏదో ఒక రకంగా భిన్నంగా వుండటం - ఇవన్నీ ప్రేమ తాలూకు లక్షణాలు. అయితే ప్రేమలో పడటం వేరు, దాన్ని అవతలి వాడికి తెలియబర్చటం వేరు.

కొంతమందికి ఇది కష్టమైన ప్రక్రియ అయితే అయి వుండవచ్చు గానీ, ఆ శాతం చాలా తక్కువ. పసిపిల్లలకి పాలు తాగటం తెలిసినట్లే బ్రహ్మదేవుడి అవసరంగానీ డార్విన్ అవసరంగానీ లేకుండానే వయసులో వున్నవారికి తమ ప్రేమని అవతలి వారికి తెలియజెప్పే విధానం తెలుస్తుంది - చిరునవ్వులు, మెరుపు చూపులు వేలికొసలు చాలు.

ఈ రెండూ కాకుండా మూడో విభాగం 'నేనసలు పెళ్ళే చేసుకోను' అంటూ చివరివరకూ లాగి, చివర్లో తప్పదన్నట్టు పెళ్ళాడి సుఖప్రసవ గృహానికి దారితీసే మనస్తత్వం మానవ ప్రపంచంలో లిండెల్ థియరీ అంత సహజం.

ఇలా వడపోసుకుంటూ పోతే చివరకు మిగిలేది ఇంట్రావర్ట్‌లు, ప్లే కాట్స్‌లు, కాకెట్‌లు, సూడో ఫిలాసఫర్లు, వయసుకన్నా ముందే మెచ్యూర్ అయిపోయామనుకునేవాళ్ళు వగైరా ..... ఇందులో సునాదమాల రెండో వర్గానికి చెందుతుంది.

క్లాసులో లెక్చరర్ చెప్పే పాఠం వింటున్నదన్న మాటేగానీ, సునాదమాల మనసు మనసులో లేదు. ఆమె క్రితం రాత్రి తనకు వచ్చిన రెండు కలల్నుంచి ఇంకా తేరుకోలేదు. మొదటి కలలో - పదిమంది నికుంజ్ విహారిలు పదిరకాల ఆయుధాలు పట్టుకుని ఆమెని చీల్చి చెండాడుతున్నట్టు కనపడ్డారు. ప్రొద్దున్న లేవగానే పదిసార్లు రామచరిత మానస్ చదివినా ఆమె గుండెదడ తగ్గలేదు. ఆమెని భయపెట్టింది నిజానికి రెండో కల. అందులో ఆమె ఒక

పెట్టుకున్నాడు. అంత వరకూ బాగానే వుంది. రెండు రోజుకి బుగ్గవాచి, అందులోంచి చిన్న చెట్టు బయల్దేరింది. జనం తండోప తండాలుగా చేరి దీన్ని గురించి చర్చించుకో సాగారు. ఆ వైపరీత్యాన్ని నయం చేసిన వాడికి తన కుమార్తెనిచ్చి చేస్తానని రాజుగారు ప్రకటించారు. ఒక వైద్యుడు దూర తీరాల్నుంచి వచ్చి ఆమె బుగ్గ మళ్ళీ మామూలుగా చేసేసేడు. వివాహమాడమన్నాడు. విహారి తనకి అప్పటికే ఇద్దరు భార్యాలున్నారని చెప్పి తృణీకరించాడు. ఆ తర్వాత సునాదమాల జీవితాంతం అవివాహితగా వుండిపోయింది.

అదీ కల.

ఎటువంటి మానసిక స్థితిలో ఉన్నప్పుడు మనుష్యులకు ఎటువంటి కలలు వస్తాయో తెలిసిన వారికి, సునాదమాల ప్రస్తుత స్థితిని విశ్లేషించటం పెద్ద కష్టం కాదు.

*      *      *      *      *      *

ఏ బళ్ళోనో చదవనవసరం లేకుండానే ప్రేమని అవతలి వాడికి తెలియజెప్పే ప్రక్రియ మనుష్యులకి ఎలా తెలుస్తుందో, ప్రేమలో పడ్డ మనిషిని గుర్తు పట్టటం కూడా అంత సులభంగా తెలుస్తుందని ముందు చెప్పటం జరిగింది.

"ఈ విహారి తండ్రి ఏం చేస్తూ వుంటారమ్మా" అని ప్రతాపరావు అడిగినప్పుడు ప్రవల్లిక ఆశ్చర్యపోయింది. ఎంత సి.బి.ఐ. ఆఫీసరైనా, ఎంత ఎక్స్‌ప్రెషన్ థెరపీ అనుభవం వున్నా, కొన్ని ఫీలింగ్స్‌ని నొక్కి పెట్టి వుంచటం అసాధ్యం అని ఆ అమ్మాయికి ఆ పాటికే తెలిసిపోయింది. ఇక దాచకుండా నవ్వేసిందిక. ఆయన కూడా నవ్వేడు.

"విహారికి తండ్రి లేడట నాన్నా, చిన్నప్పుడే పోయారట. తల్లిగారున్నారు. అతని తాతగారు రాజా నరేంద్రవర్మ అని చెప్పాడు."

"ఓ హ్ - ఆయన మనవడా! అయితే నాకు బాగా తెలుసు."

ప్రవల్లిక తండ్రి వైపు చూసింది.

"ఆ రోజుల్లోనే కోటీశ్వరుడాయన. ఎన్నో గుప్త దానాలు చేసేవాడు. నా చదువు ఆయన చలవే. నన్ను సైన్యంలో చేరమని ప్రోత్సహించింది కూడా ఆయనే" అన్నాడు ప్రతాపరావు. " ..... అయితే ఆయన దురదృష్టవంతుడు. ఉన్న ఒక్కగానొక్క కూతురు ఎవరో లాయర్ని చేసుకుంది. ఇద్దర్నీ ఇంట్లోంచి తరిమేశాడు. ఆ చెట్టు క్రింద లాయరు కేవలం డబ్బుకోసమే తన కూతుర్ని వలవేసి పట్టుకున్నాడని ఆయన దృఢమైన అభిప్రాయం. ఇద్దరూ విడిగా కాపురం పెట్టారు. వర్ధనమ్మ భర్తని నేను చూశాను. చాలా తెలివి తేటలున్న మనిషిలా కనిపించాడు కానీ ఆ ముసలాయన అభిప్రాయం కరెక్టేమో అనిపించేటంత 'క్రుడెడ్‌నెస్' కూడా కనపడింది అతడి కళ్ళలో ..... ఏది ఏమయినా ఈ ముసలాయన పట్టు వదల్లేదు. రెండు సంవత్సరాలు అష్టకష్టాలు పడ్డారు. ఎక్కడున్నారో తెలీదు. ఎలా బ్రతికారో తెలీదు. ఆ లాయర్ చనిపోయినట్టు ఒకరోజు టెలిగ్రాం వచ్చింది. ఈయన వెళ్ళి కూతుర్ని తెచ్చుకున్నాడు. ఆమె కొడుకన్నమాట విహారి."